క్లుప్తంగా

నేటి నుంచి ఈదమ్మ మాందాత ఉత్సవాలు



వెల్దండ: మండలంలోని చెర్కూర్‌లో ఈనెల 15నుంచి 17వ తేదీ వరకు ఈదమ్మ మాందాత ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి ఏడాది సంక్రాంతి పండుగ సందర్భంగా ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 15న బండిశిడి, 16న బోనాలు, 17న బండ్లు, సవారమ్మ బోనాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా శ్రీవిరాట్ పోతులూరి వీరబ్రహ్మంగారి బయలు నాటకము, రేణుక ఎల్లమ్మ బయలు నాటకము నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఉత్సవాలకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

మాజీ ఎమ్మెల్సీ నాగేశ్వర్‌ను కలిసిన నాయకులు

కల్వకుర్తిరూరల్: శాసనమండలి సభ్యుడిగా రెండుసార్లు వ్యవహరించిన ప్రొఫెసర్ నాగేశ్వర్‌ను శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు రామకృష్ణ ఆధ్వర్యంలో కలిశారు. కార్యక్రమంలో జగదీశ్వర్, శ్రీధర్, రవికుమార్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నూతన మండపం ప్రారంభం

కల్వకుర్తిరూరల్: మండలంలోని తాండ్రలో శనివారం ఈదమ్మ, మాందాత ఆలయం వద్ద నూతనంగా నిర్మించిన వినాయక మండపం, రథం నిలిచే మండపాన్ని ప్రారంభించారు. రథం పెట్టుకోవడానికి ఇబ్బందులు రావడంతో నూతన మండపాన్ని దాత సాయిరెడ్డి నిర్మించారు. ఈ సందర్భంగా వినాయక భక్తబృందం సభ్యులు సాయిరెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో ప్రమోదర్‌రెడ్డి, విజయ్ కుమార్‌రెడ్డి, జయసింహారెడ్డి, వెంకట్‌రెడ్డి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



వెల్దండ: మండలంలోని చెదురుపల్లికి చెందిన పోలె సిరివెన్నెల గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందింది. శనివారం సర్పంచ్ యాదమ్మ, మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్యగౌడ్‌లు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతిరాలి భర్త మహేష్‌కు రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. పరామర్శించిన వారిలో ఎర్రవల్లి సర్పంచ్ సాయికుమార్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కాటమయ్య బోనాలు



చారకొండ: మండలంలోని జూపల్లిలో శనివారం గౌడ కులస్తుల ఆరాధ్యదైవం కాటమయ్య బోనాలను వైభవంగా నిర్వహించారు. మహిళలు కొత్త బోనం కుండలను అలంకరించి బోనాలతో ఊరేగింపుగా, మహిళలు పునకాలతో బయలుదేరి గ్రామంలో బొడ్రాయి చుట్టూ ప్రదక్షిణలు చేశారు. కాటమయ్య ఆలయం చేరుకొని నైవేద్యం సమర్పించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు దశరథం, హుస్సేన్, సభ్యులు లింగయ్య, కొండల్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉమామహేశ్వరంలో అయ్యప్పపూజ

అచ్చంపేట రూరల్: శ్రీశైల ఉత్తర ముఖ ద్వారమైన ఉమామహేశ్వర క్షేత్రంలో మకర సంక్రాంతిని పురస్కరించుకుని శబరిమలలో మకర జ్యోతి సందర్భంగా శనివారం సాయంత్రం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలోని అయ్యప్ప విగ్రహం వద్ద ప్రత్యేక అలంకరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కందూరి సుధాకర్, ఈఓ శ్రీనివాసరావు, సిబ్బంది కవికుమార్, రామకృష్ణ పాల్గొన్నారు.





తెలకపల్లిలో లక్ష్మీనరసింహస్వామికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు



అచ్చంపేట బాలసదన్‌లో అనాథ విద్యార్థులతో కలిసి సజ్జ రొట్టెలు తింటున్న అంజనీమాత సభ్యులు



కల్వకుర్తిలో భోగి మంటలు వేస్తున్న ప్రజలు

భోగభాగ్యాల భోగి

- ఇంటింటా రంగురంగుల ముగ్గులు
- ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు



అచ్చంపేటలో భోగిమంటలు వేస్తున్న ప్రజలు

అచ్చంపేట: భోగి మంటలు, హరిదాసు కీర్తనలతో పల్లెలు, పట్టణం సంక్రాంతి సందడితో కళకళలాడాయి. ప్రజలు ఉదయాన్నే ఇళ్లను శుభ్రపర్చుకొని ఇళ్ల ముంగిట్లో సర్వాంగ సుందరంగా ముగ్గులు వేసి తీర్చిదిద్దారు. గొబ్బెమ్మలను నవధాన్యాలలో కలిపి ఇంటి ఎదుట గడపల వద్ద ఉంచారు. ఇతర ప్రాంతాల్లో ఉన్న వారు పండుగకు ఇంటికి చేరుకోవడంతో గ్రామాల్లోని కుటుంబాలు, బంధుమిత్రులతో కళకళలాడాయి. సంక్రాంతి సందర్భంగా ఉమామహేశ్వర క్షేత్రంతో పాటు పట్టణంలోని ఆంజనేయ, అయ్యప్ప ఆలయం, భ్రమరాంబ, శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరీ ఆలయం, భక్త మార్కెండేయ, శివాలయాల్లో పూజలు నిర్వహించారు.

అచ్చంపేట రూరల్: భోగి సంబరాలను శనివారం మండలంలోని ప్రజలు ఘనంగా నిర్వహించారు. భోగి మంటలను కాపుకుని తలస్నానాలు చేసి సజ్జ రొట్టెలను చేసుకుని ఆరగించారు. చిన్నారులు మిద్దెలపై గాలి పటాలను ఎగరవేశారు. అంజనీమాత సేవా సమితి సభ్యులు పట్టణంలోని బాలసదన్‌లో అనాథ విద్యార్థులకు సజ్జ రొట్టెలను అందించారు.

తాడూరు: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో శనివారం నిర్వహించిన భోగి సంబరాల్లో తెలంగాణ డెంటల్ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కూచకుళ్ల రాజేశ్వర్‌రెడ్డి పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల్లో నిర్వహించిన ముగ్గుల పోటీలను తిలకించారు. మండల కేంద్రంలో నిర్వహించిన బండలాగుడు పోటీ రెండో బహుమతి విజేతకు రూ.50వేలు అందజేశారు.

కల్వకుర్తిరూరల్: పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో సంక్రాంతి మొదటి రోజైన భోగి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. భోగి చుట్టూ వైష్ణవి రెసిడెన్సియన్ ఎదుట దాండియా ఆటలు ఆడారు.

కొల్లాపూర్: మకర సంక్రాంత్రి వేడుకల్లో భాగంగా శనివారం కొల్లాపూర్‌లో భోగి పండుగ వేడుకలను నిర్వహించారు. ఇళ్ల ఎదుట రంగుల ముగ్గులు వేసి,



కొల్లాపూర్‌లో భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ..

గొబ్బెమ్మలు ఏర్పాటు చేసి సంక్రాంత్రికి స్వాగతం పలికారు. పట్టణంలోని రామాలయం, వేంకటేశ్వర స్వామి, మాదవస్వామి ఆలయాల వద్ద మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో యువకులు పట్టణంలో కాషాయ జెండాలు చేతబట్టుకుని బైక్‌ర్యాలీ చేపట్టారు.

తెలకపల్లి: సంక్రాంతి పర్వదినాన్ని మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. శాంతినికేతన్, సిద్దార్థ విద్యాలయం విద్యార్థులు ముగ్గులు వేయగా, గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. మండలంలోని దాసుపల్లిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం భోగి పండుగ సందర్భంగా లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు వ్రతాలతో పాటు సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహిస్తారు.

కల్వకుర్తిరూరల్: భవిష్యత్ తరాల కోసం సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకునే బాధ్యత అంద



వెల్దండలో మాట్లాడుతున్న ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు

రిపై ఉందని వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ వైస్‌ప్రెసిడెంట్ రమేశ్‌బాబు అన్నారు. సంక్రాంతి సంబురాల్లో భాగంగా శనివారం వాసవీక్లబ్ ఆధ్వర్యంలో పతంగులు ఎగరవేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఆర్‌ఎస్‌ఎస్ ధ్వజారోహణ..

వెల్దండ: మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణ సమీపంలో శనివారం సంక్రాంతి పండుగ సందర్భంగా పాలమూరు విభాగ్ ప్రచారక్ శివశంకర్ ధ్వజారోహణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూత్వం అనేది మతం కాదని ధర్మం మాత్రమే అన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు విజేందర్‌రెడ్డి, ఎంపీటీసీ చక్రవర్తిగౌడ్, జంగయ్యయాదవ్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

అమ్రాబాద్: భోగి పండగను అమ్రాబాద్, పదర మండలాల ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక ఆలయాల్లో పూజలు నిర్వహించారు.

అలరించిన ముగ్గుల పోటీలు



జిల్లా కేంద్రంలో బహుమతులు అందజేస్తున్న ఐద్వా సంఘం సభ్యులు



అచ్చంపేటలో ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తున్న చైర్మన్లు

నాగర్‌కర్నూల్ రూరల్: పట్టణంలోని ఈదమ్మ గుడి వద్ద ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో శనివారం సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందికొండ గీత మాట్లాడుతూ మహిళలు ఇంటి పనికే పరిమితం కాకుండా వారి సృజనాత్మకతను బయటకు తీసుకురావడానికి ఇలాంటి పోటీలు ఎంతో ఉపయోగపడుతాయని అన్నారు. మహిళలు వివక్షతకు గురవుతున్నారని, సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు లక్ష్మి, సునీత, శోభ, ఈశ్వరమ్మ, త్రివేణి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు పాల్గొన్నారు.

అచ్చంపేట: స్థానిక శ్రీభ్రమరాంబ ఆలయం ఆవరణలో శనివారం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 40 మంది మహిళలు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా హాజరైన రైతుబంధు జిల్లా అధ్యక్షుడు పోకల మనోహర్, మార్కెట్ చైర్మన్ అరుణ, మున్సి



తాడూరులో ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు

పల్ చైర్మన్ ఎడ్ల నర్సింహగౌడ్, వైస్ చైర్మన్ శైలజ, కౌన్సిలర్ లావణ్య, ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసులు, శారద తదితరులు విజేతలకు బహుమతులు అందజేశారు.

తాడూరు: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ముగ్గుల పోటీల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. బ్రహ్మం గారి ఆలయ ఆవరణలో వికాస జ్ఞాన భారతి ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో మహిళలు పాల్గొని రంగవల్లులతో అలరించారు.

అభివృద్ధిపై చర్చకు సిద్ధం



సమావేశంలో మాట్లాడుతున్న సుధాకర్‌రావు

కొల్లాపూర్: నియోజకవర్గ అభివృద్ధిపై ఏ గ్రామంలో చర్చ పెట్టినా తాను వస్తానని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు అన్నారు. కొల్లాపూర్‌లో జరుగుతున్న అభివృద్ధిని చూసేందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ రావాలని ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి చేసిన సవాల్‌కు సుధాకర్‌రావు స్పందించారు. శనివారం బీజేపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అభివృద్ధిపై చర్చకు బండి సంజయ్ ఎందుకు.. నేనే వస్తా అన్నారు. ప్రగతి భవన్ దర్శకత్వంలో పనిచేసే ఎమ్మెల్యే బీజేపీ నేతలకు సవాల్ విసరడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నియోజవర్గంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ తప్ప ఎలాంటి అభివృద్ధి జరగడం లేదన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సరే రాష్ట్రంలో 90 స్థానాల్లో బీజేపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కొల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తామని సుధాకర్‌రావు వెల్లడించారు. సమావేశంలో నాయకులు శ్రీనివాస్‌యాదవ్, భరత్‌చంద్ర, కృష్ణ, సాయికృష్ణగౌడ్, సత్యనారాయణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహభావం పెంపు

వెల్దండ: క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పోషమ్మగడ్డతండాలో ఐక్యత ఫౌండేషన్, నవ చైతన్య యువజన సంఘాల ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించారు. మూడు రోజులుగా నిర్వహించిన పోటీలు శనివారంతో ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి రాఘవేందర్‌రెడ్డి హాజరయ్యారు. కబడ్డీ పోటీల్లో మొదటి విజేతగా పోషమ్మగడ్డతండా జట్టు నిలువగా షీల్డ్‌తో పాటు రూ.20వేల నగదు, దుబ్బతండాకు చెందిన జట్టు రెండో విజేతగా నిలువగా, షీల్డ్‌తో పాటు రూ.15వేల నగదు, మూడో విజేత జట్టుకు షీల్డ్‌తో పాటు రూ.10వేల నగదును అందజేశారు. కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు శంకర్‌నాయక్, పంతునాయక్, లక్ష్మణ్ నాయక్, గోవర్ధన్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రమేష్‌నాయక్, కొండల్, మల్లయ్య, చంద్రశేఖర్, జగన్, మహేష్, రాహుల్ తదితరులు ఉన్నారు.

కొల్లాపూర్: స్థానిక మినీ స్టేడియంలో డీవైఎఫ్‌ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివవర్మ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివవర్మ మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు క్రీడలు దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో నాయకులు సలీం, మహెమూద్, రామకృష్ణ, భాను, భైరవ, సీతారాం పాల్గొన్నారు.

కోడేరు: క్రీడలతో మానసిక ఉల్లాసం ఉంటుందని ఎస్ఐ నరేందర్‌రెడ్డి, సర్పంచ్ వెంకటస్వామి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కోడే



వెల్దండలో బహుమతులు అందజేస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి



కోడేరులో పోటీలను ప్రారంభిస్తున్న ఎస్ఐ నరేందర్‌రెడ్డి

రులో ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించారు. డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ జెండావిష్కరణ చేసి క్రీడలు ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నర్సింహా, పర్వతాలు, శివవర్మ, శివయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వాలీబాల్‌పోటీలు..

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న వాలీబాల్



కల్వకుర్తిలో క్రీడాకారులతో నాయకులు

పోటీలు కొనసాగుతున్నాయి. జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేసినట్లు వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు షాకీర్ తెలిపారు. క్రీడాకారులను శనివారం కౌన్సిలర్ శ్రీనివాసులు, శానవాజ్ ఖాన్, మాజీ వైస్ ఎంపీపీ పర్వతాలు గౌడ్‌లు అభినందించారు. కార్యక్రమంలో నిర్వాహకులు నవీన్‌కుమార్, అనిల్‌రెడ్డి, అహ్మద్, శివ, బురాన్, ప్రశాంత్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శ్రీలక్ష్మీనరసింహస్వామి కల్యాణం

- పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే మర్రి దంపతులు



అప్పాజిపల్లిలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి దంపతులు

బిజినేపల్లి: తిమ్మాజీపేట మండలంలోని అప్పాజిపల్లి నరసన్న గుట్టపై స్వయంభూగా వెలసిన శ్రీలక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారి కల్యాణం శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి, జమున దంపతులు లక్ష్మీ నరసింహస్వామి వారికి పట్టు వస్త్రాలు, ఇతర కానుకలు సమర్పించి కల్యాణంలో పాల్గొన్నారు. నరసింహస్వామి కల్యాణం కోసం తిమ్మాజీపేట, బిజినేపల్లి, నాగర్‌కర్నూల్ మండలాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. సర్పంచ్ తిరుపతమ్మ, కమిటీ సభ్యులు భక్తులకు అన్ని రకాల ఏర్పాట్లు చేసి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు.



తాడూరులో బండ లాగుతున్న వృషభరాజాలు

ఉత్సాహంగా బండలాగుడు పోటీలు..

తాడూరు: మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన బండలాగుడు పోటీలను ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండలాగుడు పోటీలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అన్నారు. సంక్రాంతి సందర్భంగా నిర్వహిస్తున్న ఈ పోటీలు యువకులు, రైతుల్లో ఎంతో ఉత్సాహాన్ని నింపుతాయన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.

దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

కల్వకుర్తి: నిజామాబాద్ జిల్లా కోటగిరి ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు మల్లికార్జున్‌పై దాడిచేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సమితి జిల్లా కార్యదర్శి పరుశరాములు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని యూటీఎఫ్ భవనంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరుశరాములు మాట్లాడుతూ ఉపాధ్యాయుడు మల్లికార్జున్‌ను కులం పేరుతో దూషించడంతో పాటు గుడికి తీసుకెళ్లి దాడి చేశారని ఆరోపించారు. నింధితులపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాజేశ్వరి, రేష్మ, ఆంజనేయులు, జగన్, కుర్మయ్య, యాదయ్య, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పరుశరాములు

ఘనంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం



సోమశిలలోని ఆలయంలో స్వామి వారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



గోపులాపూర్‌లో కల్యాణం నిర్వహిస్తున్న గ్రామస్తులు

కొల్లాపూర్ రూరల్: మండలంలోని సోమశిలలో వెలసిన శ్రీదేవి, భూదేవి సహిత వేంకటేశ్వర స్వామి కల్యాణం ఘనంగా నిర్వహించారు. కల్యాణోత్సవానికి వివిధ ప్రాంతల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భక్తుల సమక్షంలో వేదపండితులు కల్యాణోత్సవాన్ని కనుల పండువగా జరిపారు. స్వామి వారికి అభిషేకాలు, అర్చనలను వేద పండితులు నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు గోవిందరెడ్డి దంపతులు స్వామి వారికి వస్త్రాలు సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు.

రంగనాయణస్వామి కల్యాణోత్సవం..

పెద్దకొత్తపల్లి: ధనర్మాసం చివరి రోజు అయిన భోగి రోజున దేవల్‌తిరుమలాపూర్‌లోని వెంకటేశ్వరి స్వామి ఆలయంలో గోదాదేవి రంగనాయకస్వామి కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కల్యాణాన్ని తిలకించేందుకు మండలంలోని పెద్దకొత్తపల్లి, చంద్రకల్, ఆదిరాల, పెద్దకార్పాముల, జొన్నలబొగుడ, పాతాపూర్ గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కార్యక్రమంలో దేవల్ తిరుమలానూర్ సర్పంచ్ సత్యం, భరత్‌గౌడ్, శ్రీనివాసులు, చంద్రమౌళి, రాజు, సత్యం, రాజశేఖర్, కృష్ణ, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: మండలంలోని గోపులాపూర్‌లో రైతు కమిటీ ఆధ్వర్యంలో సీతారామచంద్రస్వామి ఆలయంలో గోదారంగనాయకుల స్వామి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రైతు కమిటీ సభ్యులు, సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్ నరసింహారెడ్డి, ప్రవీణ్‌కుమార్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ కోసం పాట్లు

- నెలనెలా ఇబ్బందులు పడుతున్న లబ్ధిదారులు
- పక్క గ్రామానికి వెళ్లాల్సిన దుస్థితి



ఉప్పునుంతలలో రేషన్ సరుకులు తీసుకుంటున్న లబ్ధిదారులు

ఉప్పునుంతల: నాలుగేళ్ల కిందట కొత్త గ్రామ పంచాయతీలు ఏర్పడి ప్రజలకు పాలకులు, అధికారులు చేరువైనా రేషన్ కష్టాలు తీరడం లేదు. మండలంలోని కొన్ని గ్రామ పంచాయతీల్లో రేషన్ దుకాణాలు స్థానికంగా లేక సరుకులు తీసుకోవడానికి లబ్ధిదారులు పక్క గ్రామానికి వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నెలనెలా కిలోమీటర్లమేర దూరం కాలినడకన, వాహనాలపై వెళ్లి రేషన్ సరుకులు తెచ్చుకుంటున్నారు. గ్రామ పంచాయతీగా ఏర్పడినా రేషన్ సరకుల కోసం మరో గ్రామ పంచాయతీకి వెళ్లడం ఏమిటని వినియోగదారులు వాపోతున్నారు. మండలంలో మొత్తం 27 గ్రామ పంచాయతీలు, 38 ఆవాస గ్రామాలున్నాయి. ప్రస్తుతం 23 రేషన్‌షాపులు మాత్రమే ఉన్నాయి. 9,726 రేషన్ కార్డులు ఉండగా, వాటిలో పెద్ద గ్రామ పంచాయతీలుగా ఉన్న ఉప్పునుంతల, తాడూరు, వెల్టూర్, పెనిమిళ్ల, కాంసానిపల్లిలో రెండేసి రేషన్ షాపులు ఉన్నాయి. మిగిలిన 22 గ్రామ పంచాయతీల్లో కేవలం 13 రేషన్ షాపులు మాత్రమే ఉన్నాయి. కొత్తగా ఏర్పడిన 8 గ్రామ పంచాయతీల్లో రేషన్ షాపులు లేవు.

పక్క గ్రామానికి వెళ్లి..

మండలంలోని తిప్పాపూర్ గ్రామ పంచాయతీతో పాటు పంచాయతీ పరిధిలోని తిప్పాపూర్ తండాలకు చెందిన లబ్ధిదారులు తాడూరు వెళ్లి రేషన్ సరకులు తెచ్చుకోవాల్సి వస్తుంది. అదేవిధంగా మొల్గర గ్రామ పంచాయతీకి చెందిన వినియోదారులు పెద్దాపూర్‌కు వెళ్లి సరకులు తెచ్చుకోవల్సిన పరిస్థితి. ఇక రంగంపేట, కొత్తరాంనగర్ గట్టుకాడిపల్లికి చెందిన గ్రామాల లబ్ధిదారులు ప్రతినెలా ఉప్పునుంతలకు వచ్చి తమ సరకులను తీసుకపోవాలి. ఈరట్వానిపల్లి, లత్తీపూర్ గ్రామ పంచాయతీలకు చెందిన రేషన్ లబ్ధిదారులు దూరంగా ఉన్న గువ్వలోనిపల్లి గ్రామ పంచాయతీకి వెళ్లి సరుకులు తెచ్చుకోవడం ఇబ్బందిగా మారింది. సరకుల కంటే రవాణా చార్జీలే అధికమవుతున్నాయని ఆయా గ్రామాల రేషన్ లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రతిపాదనలు ఏమీ లేవు..

కొత్త గ్రామ పంచాయతీల్లో రేషన్ షాపుల ఏర్పాటు కోసం ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి కొత్త ప్రతిపాదనలు అడగలేదు. ఒకవేళ ప్రభుత్వం నుంచి ఆదేశాలు వస్తే మండలంలో రేషన్ షాపుల కోసం ప్రతిపాదనలు పంపిస్తాం.

– శైలేంద్రకుమార్, తహసీల్దార్, ఉప్పునుంతల

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99516 02829
మహబూబ్‌నగర్ జిల్లా: 90102 34478, 90105 22215, 97051 35557, 90108 69797, జడ్చర్ల: 90100 76222
నాగర్‌కర్నూల్ జిల్లా: 90100 06785
వనపర్తి జిల్లా: 90100 68317
జోగులాంబ గద్వాల జిల్లా: 95539 55603
నారాయణపేట జిల్లా: 90109 62007
Office mail : advtmbnr@gmail.com